నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

03.
17 జూలై 2024
పేజీలు 8


**బాలరెడ్డికి శంకర రత్న అవార్డు**

అమెరికాలో స్థిరపడిన తెలంగాణ ఇంజినీర్ బాలరెడ్డి ఇందుర్తి (బాలకిష్టారెడ్డి)కి ప్రతిష్ఠాత్మక 'శంకర రత్న–2023' అవార్డు లభించింది. ఆయన సమాజ సేవను గుర్తిస్తూ మే 26న చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. శంకర నేత్రాలయ యూఎస్ఏ అధ్యక్షుడిగా బాలరెడ్డి ట్రస్టు సేవలను అమెరికా అంతటా విస్తరించారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలంలోని డిండి చింతపల్లి గ్రామానికి చెందినవారు బాలరెడ్డి.

# ప్రత్యక్ష ఎన్నిక.. ప్రజా పాలన చర్చావేదిక

**18వ లోక్‌సభ విశేషాలు**

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

- భారత పార్లమెంట్‌లో దిగువ సభను లోక్ సభ అంటారు.
- లోక్‌సభ సభ్యులను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకొంటారు.
- లోక్‌సభ సభ్యులను ఎన్నుకునేందుకు జరిగే ఎన్నికలను సార్వత్రిక ఎన్నికలు అంటారు. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి.
- రాజ్యాంగంలోని 81 ప్రకరణం ప్రకారం లోక్‌సభ నిర్మాణం, సభ్యుల ఎన్నిక మొదలైన అంశాలను తెలుపుతుంది.
- ప్రస్తుతం లోక్‌సభ సభ్యుల సంఖ్య 543
- 28 రాష్ట్రాల నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించే సభ్యుల సంఖ్య 524, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం వహించే సభ్యుల సంఖ్య 19
- 104వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019 ప్రకారం లోక్‌సభకు రాష్ట్రపతి ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేసే విధానాన్ని రద్దు చేశారు. 2020 జనవరి 25 నుంచి అమల్లోకి రావడం వల్ల ఆర్టికల్ 331 ప్రకారం లోక్‌సభకు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేసే విధానం రద్దయ్యింది.
- అత్యధికంగా లోక్‌సభ సభ్యులు ఉత్తరప్రదేశ్ నుంచి (80), అత్యల్పంగా సిక్కిం, నాగాలాండ్, మిజోరం రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరికి మాత్రమే ప్రాతినిధ్యం ఉంది.
- లోక్‌సభలో 131 సీట్లను (24.03 శాతం) 84 ఎస్సీలు, 47 ఎస్టీలకు రిజర్వు చేశారు.
- విస్తీర్ణంలో అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం లడఖ్ (కేంద్రపాలిత ప్రాంతం) 1,73,266 చ.కి.మీ.
- విస్తీర్ణంలో అతిచిన్న లోక్‌సభ నియోజకవర్గం చాందినీ చౌక్ (ఢిల్లీ) 10.59 చ.కి.మీ.
- దేశంలో ఓటర్లను అనుసరించి అతిపెద్ద నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోని మల్కాజిగిరి (37.4 లక్షలు), అతిచిన్న నియోజకవర్గం కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ (57,594).
- ఆర్టికల్ 324 ప్రకారం ఏర్పాటైన ఎన్నికల సంఘం నిర్ణీత కాలం మేరకు ఎన్నికలను నిర్వహిస్తుంది.
- 1988కు ముందు ఓటు హక్కు పొందడానికి కనీస వయస్సు 21 సంవత్సరాలు. 1988లో 61వ రాజ్యాంగ సవరణ చేసి 18 సంవత్సరాలు నిండిన వారందరికి ఓటు హక్కు కల్పించారు.
- భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25న ఏర్పడింది. 2010 జనవరి 25 నాటికి 60 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.
- ఎన్నికల కార్యాలయాన్ని నిర్వచన్ సదన్ అని పిలుస్తారు.
- తొలి ప్రధాన ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్
- 25వ ఎన్నికల ప్రధానాధికారిగా పనిచేస్తున్న ప్రస్తుత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్.
- అత్యధిక కాలం ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా పని చేసినది కల్యాణ్ సుందరం (8 సంవత్సరాల 284 రోజులు)
- అత్యల్ప కాలం ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా పనిచేసినది వీఎస్ రమాదేవి (16 రోజులు)
- లోక్‌సభ ఎన్నికలు ఏడు విడతల్లో ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు జరిగాయి. ఈ సారి ఎన్నికల ప్రక్రియ 82 రోజులు జరిగాయి.
- మూడో విడతలో మే 13న తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయి.
- 1952లో తొలి ఎన్నికల ప్రక్రియ 119 రోజులు జరిగింది.
- 2024 ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెల్లడించారు.
- దేశంలో మొత్తం ఓటర్లు 97.8 కోట్లు
- పురుష ఓటర్లు 49.72 కోట్లు
- మహిళా ఓటర్లు 47.1 కోట్లు
- నమోదైన ఓటింగ్ శాతం 66.61 శాతం
- తొలి సార్వత్రి ఎన్నికల్లో 44.87 శాతం ఓటింగ్ నమోదైంది
- లోక్‌సభకు తొలిసారి 1971లో మధ్యంతర ఎన్నికలు జరిగాయి.
- 18వ లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. వీటితో పాటు 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి.

**ఎన్నికల వ్యయపరిమితి**

- 2024లో పెద్ద లోక్‌సభ నియోజకవర్గాల్లో రూ.95,00,000, చిన్న లోక్‌సభ నియోజకవర్గాల్లో రూ.75,00,000లకు మించి పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు చేయరాదు
- తొలిసారి 1952లో ఎన్నికల వ్యయపరిమితి పెద్ద లోక్‌సభ నియోజకవర్గాల్లో రూ.25,000, చిన్న లోక్‌సభ నియోజకవర్గాల్లో రూ.10,000 మించి ఖర్చు చేయకూడదు.

**సమావేశాలు**

- 18వ లోక్‌సభ సమావేశాలు జూన్ 24న ప్రారంభమయ్యాయి.
- జూన్ 24న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.

**వివిధ పార్టీల బలాలు**

- ఎన్డీఏ కూటమి 293
- బీజేపీ 240
- ఇండియా కూటమి (ఇండియన్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయన్స్) 234
- జాతీయ కాంగ్రెస్ 99

**విశేషాలు**

- 18వ లోక్‌సభలో 41 పార్టీలకు ప్రాతినిధ్యం కలదు. ఎంపీల సగటు వయస్సు 56 ఏండ్లు.
- లోక్‌సభలో మొత్తం సభ్యుల్లో 280 మంది (52%) తొలిసారి అడుగు పెడుతున్నారు.
- సంఖ్యాపరంగా లోక్‌సభలో బీజేపీ (240), కాంగ్రెస్ (99), సమాజ్‌వాదీ పార్టీ (37) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.
- గత లోక్‌సభలో 303 మంది సభ్యులకు ప్రాతినిధ్యం ఉన్న బీజేపీ 240కు పడిపోయింది.
- అదేవిధంగా 52 మంది సభ్యుల ప్రాతినిధ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ 99కి పెరిగింది.



- జాతీయ పార్టీల తరఫున 346 (64%) మంది, ప్రాంతీయ పార్టీల తరఫున 179 (33%) మంది, గుర్తింపులేని పార్టీల తరఫున 11 మంది, స్వతంత్రులు 7గురు ఉన్నారు. గత లోక్‌సభలో పని చేసిన వారిలో 262 మంది తిరిగి ఎన్నికయ్యారు.
- గత మంత్రిమండలిలో పని చేసిన 53 మంది మంత్రుల్లో 35 మంది తిరిగి ఎన్నికయ్యారు.
- బీజేపీ నుంచి తొలిసారి కేరళ నుంచి ఒక సీటు గెలిచింది.
- కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న 19 లోక్‌సభ సీట్లలో బీజేపీ 12 సీట్లు గెలుచుకుంది.
- 2019 డిసెంబర్‌లో లోక్‌సభ నుంచి బహిష్కరణకు గురైన మహువా మొయిత్రా కృష్ణానగర్ లోక్‌సభ నుంచి ఎన్నికయ్యారు. ఈమె ఎన్ఐసీ పోర్టల్ లాగిన్, పాస్‌వర్డ్ లను పంచుకున్నందుకు లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సిఫారసును అనుసరించి 2023, డిసెంబర్ 8న అనర్హులుగా ప్రకటించి లోక్‌సభ నుంచి బహిష్కరించారు.
- 20 ఏండ్ల తర్వాత అలహాబాద్ నుంచి తొలి సారిగా లోక్‌సభకు కాంగ్రెస్ ఎన్నికయ్యింది.
- అయోధ్య క్షేత్రమున్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో దళిత నేత సమాజ్‌వాదీ పార్టీకి చెందిన అవదేశ్ ప్రసాద్ చేతిలో 54,567 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్ ఓడిపోయారు.
- తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై లక్షకు ఓట్లకు పైగా తేడాతో ఓడిపోయారు.
- 2009 తర్వాత కాంగ్రెస్ పార్టీ గుజరాత్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యింది. 2014, 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేదు.
- అత్యధిక మెజారిటీతో గెలిచింది బీజేపీ అభ్యర్థి శంకర్ లాల్వానీ. ఇతడు మధ్యప్రదేశ్ ఇండోర్ లోక్‌సభ స్థానంలో బీఎస్పీ అభ్యర్థి సంజయ్ సోలంకిపై 11.75 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచారు.
- శివసేన (ఎస్ఎస్) పార్టీ అభ్యర్థి రవీంద్ర దత్తారాం వైకర్ నార్త్‌వెస్ట్ ముంబై లోక్‌సభ నియోజకవర్గం నుంచి శివసేన (యూబీటీ) పార్టీ అభ్యర్థిపై 48 ఓట్ల తేడాతో గెలిచారు.
- నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై 1,52,513 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2014లో ఆప్ అభ్యర్థి అరవింద్ కేజ్రీవాల్ పై 3,71,784 ఓట్ల తేడాతో గెలవగా, 2019లో 4,79,505 ఓట్లు పెంచుకున్నారు.
- దళిత నాయకుడు, కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్ మధ్యప్రదేశ్‌లోని టీకంగఢ్ నియోజకవర్గం నుంచి వరుసగా ఎనిమిదోసారి లోక్‌సభకు ఎన్నియ్యారు. ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి, ఓబీసీ నేత పంకజ్ చౌదరి ఉత్తరప్రదేశ్‌లోని మహరాజ్‌గంజ్ నుంచి ఏడోసారి విజయం సాధించారు.
- కాంగ్రెస్ పార్టీకి మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరం, జమ్మూకశ్మీర్‌ల నుంచి ప్రాతినిధ్యం లేదు.
- బీజేపీ అన్ని రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం ఉన్నా తమిళనాడు నుంచి ఒక్క సీటు గెలవలేదు.
- ఢిల్లీ నుంచి బీజేపీ వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 7 సీట్లు గెలుచుకుంది. 2009లో కాంగ్రెస్ పార్టీ 7 సీట్లు గెలుచుకుంది.
- లోక్‌సభకు గెలిచిన అత్యంత పిన్న వయస్కుడు సమాజ్‌వాదీ పార్టీకి చెందిన పుష్పేంద్ర సరోజ్ (25), మహిళల్లో బీహార్‌లోని సమస్తిపూర్ నుంచి లోక్ జనశక్తి పార్టీ తరఫున శాంభవి చౌదరి అత్యంత పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందారు.
- అతిపెద్ద వయస్కుడిగా డీఎంకే పార్టీకి చెందిన టీఆర్ బాలు (82 ఏండ్లు) శ్రీపెరంబుదూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలిచారు.
- ఉగ్రవాద ఆరోపణలపై ఉన్న ఇద్దరు వ్యక్తులు విజయం సాధించారు. జైలులో ఉన్న పంజాబ్‌లోని ఖదూర్‌సాహిబ్ నుంచి అమృత్ పాల్ సింగ్, జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లాలో షేక్ అబ్దుల్ రషీద్ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇతడు ఇంజినీర్ రషీద్‌గా పేరు పొందాడు.

**తెలంగాణ**

- తెలంగాణలో మొత్తం లోక్‌సభ స్థానాలు 17.
- కాంగ్రెస్ పార్టీకి 8, బీజేపీకి 8, ఎంఐఎంకి 1. ఐదు రిజర్వుడు స్థానాలలోంటి నాలుగింటిని కాంగ్రెస్ గెలుచుకుంది.
- ఎస్టీ స్థానాలైన ఆదిలాబాద్ నుంచి గోడం నగేష్ (బీజేపీ), మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్, ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, వరంగల్ నుంచి కడియం కావ్య కాంగ్రెస్ నుంచి గెలిచారు.
- బీఎస్పీ, బీఆర్ఎస్ ఒక్క లోక్‌సభ సీటు కూడా గెలవలేదు.

**ఆర్థిక నేపథ్యం**

- గుంటూరు టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.5,700 కోట్లతో అత్యంత ధనవంత అభ్యర్థిగా, జ్యోతిర్మయి సింగ్ మహతో రూ.5 లక్షలతో అత్యంత పేదవాడిగా నిలిచారు.
- సినిమా రంగం నుంచి కంగనా రనౌత్, అరుణ్ గోవిల్, హేమామాలిని, శత్రుఘ్న సిన్హా, మనోజ్ తివారీ, రవి కిషన్, సురేష్ గోపి, దీపక్ దేవ్ అధికార్, శతాబ్దిరాయ్, రచనా బెనర్జీ గెలిచారు.
- ఈ లోక్‌సభలో 74 మంది (14%) మహిళా సభ్యులున్నారు. గత లోక్‌సభలో 78 మంది ఉన్నారు. బీజేపీ నుంచి 30, కాంగ్రెస్ 14, తృణమూల్ కాంగ్రెస్ 11, సమాజ్‌వాదీ 4, డీఎంకే 3, జేడీయూ 2, ఎల్‌జేపీ 2, వైఎస్సార్‌సీపీ, ఎన్సీపీ, అకాలీదళ్, అప్నాదళ్, ఆర్‌జేడీ, జేఎంఎం, టీడీపీ, ఇతరుల నుంచి ఒక్కొక్కరు ఎన్నికయ్యారు.
- దక్షిణాఫ్రికాలో (46%), యూకే (35%) అమెరికా (29%) లతో పోలిస్తే భారత్‌లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువ.
- 1952లో ఏర్పడిన మొదటి లోక్‌సభ ప్రొటెం స్పీకర్ జీవీ మౌలాంకర్. అత్యధిక సార్లు ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించింది బీడీ దాస్ (4), ఇంద్రజిత్ గుప్తా (4)
- 18వ లోక్‌సభ ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ (ఒడిశా, కటక్)

**స్పీకర్**

- తొలి లోక్‌సభ స్పీకర్ గణేష్ వాస్‌దేవ్ మౌలాంకర్.
- 18వ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- వరుసగా రెండోసార్లు లోక్‌సభ స్పీకర్ పదవి చేపట్టిన వ్యక్తులు మాడభూషి అనంతశయనం అయ్యంగార్, గురుదయాళ్ సింగ్ ధిల్లాన్, బలరాం జక్కర్, జీఎంసీ బాలయోగి, ఓం బిర్లా.
- ఇప్పటివరకు లోక్‌సభకు ఇద్దరు మహిళలు స్పీకర్‌గా వ్యవహరించారు. 1. మీరాకుమార్ (కాంగ్రెస్), 2. సుమిత్రా మహాజన్ (బీజేపీ)
- అత్యధిక కాలం లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన వారు బలరాం జక్కర్ (9 సంవత్సరాల 329 రోజులు)
- అతి స్వల్పకాలం (ఒక టర్మ్‌లో) పని చేసింది నీలం సంజీవ్ రెడ్డి (109 రోజులు)
- లోక్‌సభలో తొలిసారి తెలుగుదేశం పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాను 1984లో 30 సీట్లు సాధించి దక్కించుకున్నది.

**ముస్లిం అభ్యర్థులు**

- 18వ లోక్‌సభ ఎన్నికల్లో ముస్లిం అభ్యర్థులు 78 మంది పోటీ చేయగా గెలిచింది 24 మంది. కాంగ్రెస్ నుంచి 7, సమాజ్‌వాదీ పార్టీ 4, తృణమూల్ కాంగ్రెస్ నుంచి 5, కాంగ్రెస్ మిత్రపక్షం ఇండియన్ ముస్లిం లీగ్ నుంచి 3, నేషనల్ కాన్ఫరెన్స్ 2, ఎంఐఎం 1, స్వతంత్రులు 2 ఎన్నికయ్యారు.
- 17వ లోక్‌సభ ఎన్నికల్లో 115 మంది ముస్లిం అభ్యర్థులు పోటీచేయగా 27 మంది గెలిచారు.
- స్వతంత్ర భారత్‌లో తొలిసారి 1957లో కేరళలో ఈఎంఎస్ నంబూద్రిపాద్ సారథ్యంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది.

మిగతా 6వ పేజీలో..


అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605


